మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం | 16 | ఏప్రిల్ | 2026 | పేజీలు 5 | www.manamepaper.com



## ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ -ఏప్రిల్ 15 (మనం న్యూస్) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాల యాల సంస్థ అధ్యర్యంలో టి జి ఎస్ డబ్ల్యు ఆర్ జెసి ఈ టి, 2026 ప్ర వేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపల్ చండూరు తెలపారు. 2026-‘27’ విద్యా సంవత్సరానికి ఇంటర్ మిడియ ప్రథమ సం॥లో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. (హ్ట్రిజూ చీ//తీయిఎవ్. తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ )ఈ పరీక్ష ద్వారా ప్రతిభా కేంద్రాలు కోసం ఈనెల 25 లోపు దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష మే 15 ఉ దయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు .వివరాలకు అధికారిక వెబ్సైట్లో చూసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులకు వెబ్సైట్లో ద్వారానే అందజేయాలని చండూరు కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు.




## మహిళా పారిశ్రామిక వేత్తలు అయ్యేందుకు ప్రణాళిక

జూన్ 2 వరకు ప్రతి మండలంలో 10 నూతన వ్యాపారులను గుర్తించాలి

ఉద్యమి ఆధార్ తో ప్రభుత్వ సహకారం

శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సెర్ప్ సిబ్బందిని ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సెర్ప్ సిబ్బందికి నిర్వహించిన ఉద్యమి ఆధార్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలాల్లో మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేస్తున్న చిన్న తరహా వ్యాపారాలకు సంబందించిన ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు.**

మహిళా పారిశ్రామిక వేత్తలు అయ్యేందుకు ప్రణాళిక

సూర్యాపేట ఏప్రిల్ 15 (మనం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు తగిన విధంగా ప్రతి మండలంలో 10 నూతన వ్యాపారులను గుర్తించి జూన్ 2 వరకు గ్రౌండింగ్ చేయించాలని సూచించారు. ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన వ్యాపారాలకు సంబందించి ఉద్యమి ఆధార్ సర్టిఫికెట్ అందించాలని సూచించారు. మహిళా సంఘ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు సంపూర్ణంగా లబిస్తుందన్నారు. ఉద్యమి ఆధార్ సర్టిఫికెట్ పొందడం

- మిగతా 2లో..




## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ బి.చంద్రశేఖర్ తనిఖీ చేశారు . కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని, లారీలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.**

నల్లగొండ -ఏప్రిల్ 15 (మనం ప్రతినిధి) : ఎక్కడైనా మిల్లుల సామర్థ్యం సరిపోకపోతే అదనపు మిల్లులను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారి సర్టిఫికెట్ ఇచ్చే వరకు లోడింగ్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వరి పంట పరిస్థితులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెగుళ్ల గురించి ప్రశ్నించగా, ఒక రైతు పంటపై పురుగుమందులు పిచికారీ చేసినప్పటికీ చివరి దశలో దోమ కాటు కారణంగా నష్టం వాటిల్లిందని

- మిగతా 2లో..

## జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలో ని ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడారు. 50 శాతం జనాభా, 50 శాతం జీఎస్టీ పరంగా చేయాలని పలు రాష్ట్రాలు ప్రతిపాదిస్తున్నా యన్నారు.**



నల్గొండ ఏప్రిల్ 15,( మనం ప్రతినిధి) : మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు వేరువేరుగా పెట్టాలని పలు రాష్ట్రాలు కోరుతున్నాయని చెప్పారు.డీ లివిటేషన్ ప్రక్రియ పూర్తయితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయొద్దని తీసుకున్న నిర్ణయం పై పునరాలోచిస్తానని గుత్తా సుఖేందర్ రెడ్డి చెప్పారు. జమిలీ ఎన్నికలు జరిగితే 18 రాష్ట్రాలు ఒకసారి, మిగిలిన రాష్ట్రాలు ఒకసారి

- మిగతా 2లో..



# మహిళా పారిశ్రామిక వేత్తలు అయ్యేందుకు ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి

ద్వారా చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి బ్యాంక్ ల ద్వారా పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. ఉద్యమి ఆధార్ సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వ సహకారంతో పాటు ప్రభుత్వ టెండర్ లలో పాల్గొనే అవకాశం లబిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శిరీష, జిల్లా పరిశ్రమల అధికారి ప్రవీణ్ కుమార్, శోభారాణి, డీఆర్డిఏ అదనపు సంచాలకులు సురేష్ ట్రైనర్ రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

వివరించారు. మరో రైతు నాలుగు ఎకరాలు కౌలు తీసుకుని, రెండు ఎకరాలు స్వంతంగా కలిపి మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశానని తెలిపారు. అనంతరం మండలంలోని జివ్విగూడెం గ్రామంలో ఉన్న శివ సాయి వినాయక రైస్ మిల్లును కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం ,గన్నీ బ్యాగుల నిల్వ గదులు, బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నామని మిల్ యజమాని రవీందర్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం వేగవంతంగా అన్ లోడ్ చేసుకోవాలని , ప్రతి దశలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల డీటీ దీపక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ , మిల్లుయజమాని రవీందర్ రెడ్డి, అనిత రవీందర్ రెడ్డి , రైతులు ఉన్నారు.



## మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

చింతలపాలెం ఏప్రియల్ 15 (మనం న్యూస్) : చింతలపాలెం మండల కేంద్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ తిరుమల ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు పూజా కార్యక్రమం లో ఎస్ఐ సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి, ఎర్రబోలు మోహన్ రెడ్డి, వీరం రెడ్డి నరేందర్ రెడ్డి, యర్రం శంబిరెడ్డి, కాకునూరి రామిరెడ్డి, గోనె అంకయ్య, పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతను బలపరుస్తాయని తెలిపారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఆలయ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు వెళ్ళే అవకాశం ఉందన్నారు. తెలంగాణ లో వివిధ రాష్ట్రాల నుండి 20 లక్షల మంది కూలీలు వచ్చి ఉపాధి పొందు తున్నారని ఆయన తెలిపారు. డబ్బు ప్రవాహాన్ని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్ రాజకీయాల్లో సామాన్యుడు పోటీ చేసే పరిస్థితి లేదు అని గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అధికార పార్టీలో అసంతృప్తి సాధారణం గా ఉంటుందన్నారు. త్వరలో బిఆర్ఎస్ ను టిఆర్ఎస్ గా మారుస్తారని ప్రచారం నడుస్తుంది టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా ఎందుకు మార్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలి అని ఆయన సూచించారు . ధాన్యం కొనుగోళ్ల సమస్యను ప్రభుత్వం క్లియర్ చేసిందని చెప్పారు. సన్నధాన్యం సేకరణ లో ఎక్కడా సమస్య లేదని, సీఎంఆర్ ధాన్యం సేకరణ లో పూర్తి స్థాయి నియంత్రణ ఉండాలి అని ఆయన సూచించారు. మిల్లులను క్లోజ్ చేయించే పరిస్థితి లేదని మిల్లులు బంద్ అయితే ధాన్యం కొనుగోలు చేసేవారు ఉండరు అని అన్నారు. కేంద్రం 20 శాతం బాయిల్డ్ రైస్, 80 శాతం రా రైస్ ఇవ్వాలని అడుగుతుందని, కానీ మిల్లర్లు బాయిల్డ్ రైస్ కు ప్రాధాన్యత ఉన్నారన్నారు అని అన్నారు. ఏఎమ్మార్పీ కాలువల్లో 4000 క్యూసెక్కుల నీరు సాగాలి. కానీ ప్రస్తుతం 2400 క్యూసెక్కులకు మించి నీరు ప్రవహించే పరిస్థితి లేదని సుఖేందర్ రెడ్డి చెప్పారు. సాగునీటి కాలువలను విస్తరించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.లైనింగ్ కు ముందే కాలువల విస్తరణ చేపట్టాలని కోరారు.

# తోపుడు బండ్ల వ్యాపారులపై అధికారుల ప్రతాపమా!

తిరుమలగిరి ఏప్రిల్ 15 (మనం న్యూస్): 70 సంవత్సరాల నుండి ఆర్ అండ్ బి రోడ్డుపై అరటిపండ్లు,కూరగాయల తోపుడు బండ్లు పెట్టుకొని పండ్లు కూరగాయలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారుల పైన అధికారుల ప్రతాపాన్ని ఆపాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కడెం లింగయ్య అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండి హుస్సేన్ భాయ్ 85 సంవత్సరాలు అరటి పండ్ల చిరువ్యాపారిని పోలీసులు, మున్సిపల్ అధికారులు గత 10 రోజులనుండి తోపుడు బండ్లను తొలగించే కార్యక్రమం పెట్టుకున్నారని వీరికి తోపుడు బండ్లు తప్ప రోడ్ వెంబడి ఉన్న ఏమి కనిపించవా అని ప్రశ్నించారు. తోపుడు బండ్ల వల్ల చౌరస్తాలో రోడ్ పై వెళ్ళే ప్రయాణికులకు ఏలాంటి ఇబ్బందులు లేవని అధికారులకు తోపుడు బండ్లు మాత్రమే కనిపిస్తున్నాయని అన్నారు. తోపుడుబండ్లను మున్సిపల్ ట్రాక్టర్ పై ఎక్కించి ఆ బండ్లను విరగగొడుతున్నారని, పండ్లు, కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కొన్ని సంవత్సరాల నుండి రోడ్డును నమ్ముకుని రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికుల పండ్లు కూరగాయలు,పూల వ్యాపారం చేసుకుని బ్రతుకుతున్నారని తెలిపారు. చిరు వ్యాపారులలో అత్యధిక ప్రజలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలకు చెందినవారే ఉన్నారని ప్రైవేటు ఫైనాన్స్ లు



కట్టలేక తెచ్చిన కూరగాయలు, పండ్లు అమ్ముడుపోక అనేక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారుల పైన అధికారుల బ్రహ్మాస్త్రమా అని ప్రశ్నించారు. ఎక్స్ రోడ్ మీద నాలుగు కూడలిలో టిఫిన్ సెంటర్లు జ్యూస్ సెంటర్లు కొబ్బరి బొండాలు ఇవన్నీ ఇంటి యజమానులకు నెలకు 6 నుండి 8 వేల రూపాయలు రోడ్డు స్థలానికి కిరాయి ఇచ్చుకుంటూ లక్ష రూపాయలు అడ్వాన్స్ పెట్టి ఆర్ అండ్ బి రోడ్డు మీద వ్యాపారం చేస్తున్న అధికా రులకు కనపడలేదన్నారు. అధికారులకు కేవలం పూల బండ్లు, కూరగాయలు, పండ్లు అమ్ముకునే బండ్లు మాత్రమే కనబడుతున్నాయని తెలిపారు. అధికారుల అంతర్యామేమిటో తెలపాలన్నారు. ఇంటి యజమానులు అధికారులకు ఏమైనా ముట్ట చెప్పున్నారేమోనని ఆరోపించారు. అధికారులు టిఫిన్ బండ్లు, జ్యూస్ బండ్లు, కొబ్బరి బొండాలు, చాయ వాళ్లను ఏమీ అనడం లేదని, పండ్లు, కూరగాయలు, పూల బండ్లపైనే అంత కక్ష ఎందుకన్నారు. తోపుడుబండ్ల బండ్ల వల్ల ఏలాంటి ట్రాఫిక్ అంతరాయం లేదని, వారి దగ్గర ప్రయాణికులు నిలబడరని, ప్రయాణికులు టిఫిన్ సెంటర్లు, జ్యూస్ బండ్ల, చాయకొట్టు, కొబ్బరి బొండాల వద్ద నిలబడతారని అప్పుడు మాత్రమే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని చెప్పారు. తోపుడుబండ్ల వారి పైన కచ్చగట్టి అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తే సిఐటియు ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. చిరు వ్యాపారాన్ని నమ్ముకొని బ్రతుకుతున్న తోపుడు బండ్ల కార్మికులందరికీ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా లోన్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ తోపుడుబండ్ల కార్మికులకు వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చిరు వ్యాపారులపైన పోలీస్, మున్సిపల్ అధికారుల వేధింపులను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రకాష్, దొంతరబోయిన నరసింహ, గంట యాకూబ్, ఉప్పలమ్మ, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ బస్టాండ్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని బీజేపీ ధర్నా

చౌటుప్పల్, ఏప్రిల్ 15(మనం న్యూస్) : చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్‌చేస్తూ బుధవారం బీజేపీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి విస్తరణ నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డు నిర్మాణ పనులను ఆ పార్టీ నాయకులు సందర్శించి, పరిశీలించారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షంగౌడ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడారు. చౌటుప్పల్ బస్ స్టేషన్ అనేక ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా ఉందన్నారు. నిత్యం రద్దీగా ఉండే చౌటుప్పల్ డిపో ఏర్పాటుకు కావాల్సినంత స్థలం ఉన్న బస్ స్టేషన్ ఉ



న్నారు. బస్ స్టేషన్ ముందు ఫ్లై ఓవర్ అండర్ పాస్ నిర్మాణం తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. తక్షణమే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనయాదవ్, కౌన్సిలర్లు పోలేపల్లి లక్ష్మీముత్తయ్య, ఆలె శ్రీలతచిరంజీవి, బుద్ద సురేశ్, నాయకులు శాగ చంద్రశేఖర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, దిండు భాస్కర్, అమృతం దశరథ, గుర్రం రవీందర్, గుండెబోయిన వేణు, బత్తుల జనార్దన్, ఊదరి రంగయ్య, వరగంటి భాను, గోశిక పురుషోత్తం, పబ్బతి శేఖర్, ఉప్మాగుల నాగరాజు, గంట్ల బుచ్చిరెడ్డి, కానుగు కొండల్, జి.వెంకటరెడ్డి, బాతరాజు గణేశ్ పాల్గొన్నారు.



## కొమ్ము అరుణ్‌కు మండల కార్యదర్శుల సన్మానం

నాగారం,ఏప్రిల్ 15 మనం, న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కొమ్ము అరుణ్ ను నాగారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు వట్టే సురేష్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్యదర్శివ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్యదర్శుల యొక్క డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు ప్రధాన కార్యదర్శి అంబేద్కర్, కోశాధికారి దావుల సతీష్, సంతోష్, నరేష్,వెంకటేష్, చంద్రశేఖర్,కిరణ్,గోపి, భవాని,శివ,నజీర్, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని రకాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### రైతుల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి**

పెన్ పహాడ్ ఏప్రిల్ 15 (మనం న్యూస్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభను ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు మండలంలో ఐకేపీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించి రైతులను ఆదుకోవాలన్నారు. సన్న వడ్లకు ప్రకటించిన బోనస్‌ను వెంటనే చెల్లించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. మండలంలోని రాయి చెరువును రిజర్వాయర్‌గా మార్చి,పరివాహక ప్రాంత గ్రామాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పొలాలకు వెళ్లే బాటలు (రోడ్లు) నిర్మించాలని,పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి చివరి భూములకు నీరు అందేలా చూడాలని డిమాండ్ చేశారు అర్హులైన రైతులకు ట్రాక్టర్ల సబ్సిడీని మంజూరు చేయాలన్నారు మార్కెట్లో వస్తున్న నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వం పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, జి ఎం పి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వీరబోయిన రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కన్వీనర్ రణపంగ కృష్ణ, రైతు సంఘం మండల నాయకులు మోదుగు రవీందర్ రెడ్డి, మేకల నాగిరెడ్డి, మాతంగి వెంకన్న, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి : సీపీఐ



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 15, మనం న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐకెపి సెంటర్ల ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ పార్టీ నాయకులు రైతు సంఘం నాయకులతో కలిసి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజుల నుండి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసి రైతులు పడి కాపులు కాస్తున్నారన్నారు. వర్షం వస్తే వడ్ల మీద కప్పడానికి టార్పాలిన్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రైతులకు మంచినీటి సౌకర్యం, టెంటు, వేసవి తీవ్రత దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా అందించాలని అధికారులను డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పిస్తున్న కింది స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు తోకల రామ్ రెడ్డి, పల్లె మల్లారెడ్డి, భీమనపల్లి గాలయ్య, ఎర్రోళ్ల లింగయ్య, సింగపంగా రమేష్, పబ్బు మారయ్య, కొప్పు ఎల్లయ్య, చిలువేరు పెంటయ్య, రైతులు పాల్గొన్నారు.

### జాజుల వీరయ్యకు

## దళిత రత్న పురస్కారం



నాగారం,ఏప్రిల్ 15,మనం న్యూస్ : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక సేవకుడు జాజుల వీరయ్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే 'దళిత రత్న'పురస్కారం ప్రదానం చేశారు. రాష్ట్ర దళిత రత్న పురస్కారాల ఎంపిక కమిటీ కో-చైర్మన్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.గత 25 ఏళ్లుగా సమాజ సేవలో నిమగ్నమైన జాజుల వీరయ్య విద్య,వైద్యం వంటి మౌలిక అవసరాలు అందుకోలేని వారికి అండగా నిలుస్తూ సేవలందిస్తున్నారు.మహిళా, యువజన సాధికారత కోసం కృషి చేయడంతో పాటు రైతులకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు.ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందజేస్తుంది.ఈ సందర్భంగా జాజుల వీరయ్య తెలంగాణ ప్రజాప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తాను ఎప్పటికీ సమాజ సేవలోనే కొనసాగుతానని,మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని ఆయన తెలిపారు.

### స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో

## భాగస్వాములు కావాలి

సూర్యాపేట ఏప్రిల్ 15 (మనం ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో సూర్యాపేట పట్టణ ప్రజలు భాగస్వాములు అయ్యి సూర్యాపేట పట్టణాన్ని మరొక్క సారి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుటకు సహకరించాలి అని మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు, బుధవారం పట్టణంలోని సద్దుల చెరువు కట్ట పై వాకర్స్ తో ఏర్పాటు చేసిన స్వక్ష సర్వేక్షన్ అవైర్ నెస్ కార్యక్రమానికి హాజరై చైర్పర్సన్ మాట్లాడుతూ. .. ప్రజలు తమ ఇండ్లలోని తడి పొడి, హాని కరమయిన చెత్తను వేరు చేసి ఇవ్వాలి అన్నారు...మురికి కాలువలలో చెత్త చేదారం వేయవొద్దు అని తెలిపారు.. పరిసరాలను పరిశుభ్రముగా వుంచు కోవాలి అన్నారు, అనంతరం మున్సిపల్ కమీషనర్ సియేచ్. హన్మంత రెడ్డి మాట్లాడుతూ.... 2026లో సూర్యాపేట ను జాతీయ స్థాయిలో ముందు ఉంచుటకు ప్రజలు సహకారం, సలహాలు సూచనలు ఇవ్వాలి పేర్కొన్నారు . ఈ కార్యక్రమములో వైస్ ఛైర్పర్సన్ యండి. షఫీ ఉల్లా, కౌన్సిలర్ కుమ్మరి కుంట్ల వేణు, గుణగంటి హేమ సతీష్,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డి. ఇ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దిన్,ఎస్. ఎస్. ఆర్. ప్రసాద్,టీఎంసీ శ్వేత, టెక్నికల్ పర్సన్ రంజిత్ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# 'అరైవ్ అలైవ్'పై వాహనదారులకు అవగాహన

పెన్ పహాడ్ ఏప్రిల్ 15 (మనం న్యూస్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం పెన్‌పహాడ్ - గరిడేపల్లి మార్గంలో పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్ ) నిర్వహించారు ఈ సందర్భంగా సూర్యాపేట రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సంపత్ కుమార్, విక్రమ్ విద్యార్థులకు, డ్రైవర్లకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు అనంతరం వారు మాట్లాడుతూ బస్సుల ఫిట్‌నెస్ పాఠశాల బస్సుల కండిషన్, బ్రేకులు,



టైర్లు, అత్యవసర ద్వారాలు (ఎమర్జెన్సీ ఎక్స్ఇట్స్ ) సరిగ్గా ఉన్నాయా లేదో తనిఖీ చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు సురక్షిత ప్రయాణంపై విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోడ్డు దాటడంపై రోడ్డును సురక్షితంగా ఎలా దాటాలనే అంశంపై పిల్లలకు ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, దానివల్ల జరిగే ప్రమాదాల గురించి హెచ్చరించారు విద్యార్థుల భద్రత దృష్ట్యా రవాణా శాఖ చేపట్టిన ఈ 'అరైవ్ అలైవ్' ప్రోగ్రాం ఎంతో ప్రశంసనీయం. నిబంధనలు అతిక్రమించే పాఠశాల యాజమాన్యాలపై, ఫిట్‌నెస్ లేని బస్సులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లచ్చిమల్ల వెంకన్నకు దళిత రత్న అవార్డు



పెన్ పహాడ్ ఏప్రిల్ 15(మనం న్యూస్):మండల పరిధిలోని చేదెళ్ల గ్రామానికి చెందిన లచ్చిమల్ల వెంకన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా తెలంగాణ ప్రభుత్వం నుండి “దళిత రత్న” అవార్డును అందుకున్నట్లుగా గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు విద్యార్థి దశ నుంచే ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న వెంకన్న, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడారు. చదువులోనూ ప్రతిభ చూపుతూ ఎంతో కష్టపడి 21 ఏళ్ల వయసులోనే ఉద్యోగాన్ని సాధించి ఒకవైపు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే అనేక సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన 2001 నుంచి 2014లో రాష్ట్ర సాధన వరకు జేఏసీతో కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 2011లో టి యు టి ఎఫ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా,యాదాద్రి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి, ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. అంబేద్కర్ భావజాలంతో దళితుల అభివృద్ధి కోసం, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తున్నారు. లచ్చిమల్ల వెంకన్న భవిష్యత్తులో కూడా దళిత, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తూ మిత్రులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు, సామాజిక కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



## నూనావత్ వెంకన్నకు గౌరవ డాక్టరేట్

పెన్ పహాడ్ ఏప్రిల్ 15(మనం న్యూస్): పెన్ పహాడ్ మండల పరిధిలోని జల్మాలకుంట తండా గ్రామానికి చెందిన నూనావత్ పాచ్యానాయక్ మేరమ్మల చిన్న కుమారుడు నూనావత్ వెంకన్న పీహెచ్డీ పూర్తి చేసి గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీష్ విభాగానికి చెందిన పరిశోధకుడైన ఆయన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల చేతులు మీదుగా డాక్టరేట్ అందుకున్నట్టుగా తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గిరీష్ కర్నాడ్ ఎంపిక చేసిన నాటకాలలో స్త్రీల చికిత్స- ఒక అధ్యయనం అనే అంశంపై ఇంగ్లీష్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.దీపా జ్యోతి పర్యవేక్షణలో పీహెచ్డీ పరిశోధన పూర్తి చేసినట్లుగా తెలిపారు నూనావత్ వెంకన్న ఈ విజయాన్ని సాధించడంపై విశ్వవిద్యాలయ బోధకులు, పరిశోధకులు, అలాగే బంధువులు, తోటి మిత్రులు, గ్రామ-స్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కార్మిక చట్టాలను కాల రాస్తున్న ప్రభుత్వాలు

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ**



పెన్ పహాడ్ ఏప్రిల్ 15(మనం న్యూస్): కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నయని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, పెన్ పహాడ్ గ్రామాలలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణితో కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఈ చట్టాలను తీసుకురావడంతో కార్మిక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వచ్చిందనీ, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని,వివిధ రంగాలలో పని చేసే ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ.25 వేల వేతనం, జీవిత బీమా సౌకర్యం,ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు శ్రావణి, సరస్వతి, సుజాత, విగ్నేష్, మహబూబా, లక్ష్మయ్య, కళమ్మ, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు , సర్పంచ్ రవి**

పెన్ పహాడ్ ఏప్రిల్ 15 (మనం న్యూస్): ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని కేశగాని సైదులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ నిర్మాణాన్ని స్థానిక సర్పంచ్ వగ్గు రవితో కలిసి ప్రారంభించి మాట్లాడారు గత ప్రభుత్వం నియోజకవర్గంలో కేవలం 350 ఇండ్లను మాత్రమే మంజూరు చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సూర్యాపేట నియోజకవర్గంలోని 3500 ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో మంజూరు చేశారని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు అంతకుముందు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిమ్మన బోయిన సౌజన్య మల్లేష్, ఒగ్గు సైదులు, కాంగ్రెస్ మండల నాయకులు చనిగాని రాంబాబు గౌడ్, ఎస్ కే సైదులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల సమస్యలపై చలో వరంగల్

**మెడికో పేరెంట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గునుగుంట్ల శ్రీనివాస్**



బీబీనగర్: ఏప్రిల్15, (మనం న్యూస్) : ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కళాశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వరంగల్ లోని కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ముట్టడి (చలో వరంగల్) కార్యక్రమంలో యావత్ తెలంగాణ మెడికల్ కళాశాలల పేరెంట్స్ పాల్గొనాలని మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గునుగుంట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కళాశాలలో బి మరియు సి కేటగిరీలలో అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం 4.5 ఏళ్లకే ఫీజులు వసూలు చేయాల్సి ఉండగా 5 ఏళ్లకు వసూలు చేస్తున్నారు. అంటే ఒక సీ క్యాటగిరిలో జాయిన్ అయిన విద్యార్థి నుండి రూ. 12 లక్షలు బి కేటగిరీలో జాయిన్ అయిన విద్యార్థులు నుండి రూ. 6 లక్షలు అదనంగా ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి ఈ అదనంగా రూ.209 కోట్లు వసూలు చేస్తున్న ప్రైవేట్ మెడికల్ కళాశాలల వైఖరికి నిరసనగా మెడికల్ పేరెంట్స్ అసోసియేషన్ ముట్టడి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ కళాశాల జరుగుతున్న ఈ దోపిడీ గురించి గత వారం తెలంగాణ ఫీ రెగ్యులేటరీ చైర్మన్ కు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని, ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఏ కేటగిరీలో జాయిన్ అయిన విద్యార్థులకు సైతం ప్రభుత్వ నిబంధన ప్రకారం రూ.60వేలు యూనివర్సిటీ ఫీజు తీసుకోవాలని మేనేజ్మెంట్ అదనంగా ఒక్కొక్క కళాశాలలో రూ.1,20 లక్షలు నుంచి రూ.1,50 లక్షలు ఇలా ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వసూలు చేస్తున్నారని, దీనికి నిరసనగా మెడికో పేరెంట్స్ అసోసియేషన్ చలో వరంగల్ పిలుపునిచ్చారు. వరంగల్ కేఎన్ఆర్ యూహెచ్ఎస్ వద్దకు ఈ నెల 17వ తేదీ శుక్రవారం 10 గంటలకు మెడికల్ పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెడికో పేరెంట్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో

# అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



నల్లగొండ -ఏప్రిల్ 15( మనం న్యూస్) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, నమస్తే తెలంగాణ యూనిట్ ఆఫీస్ పక్కన, చర్లపల్లి, నల్లగొండ యందు 2026-27 సంవత్సరానికి గాను అడ్మిషన్స్ ప్రారంభమైనవని కళాశాల ప్రిన్సిపల్ డా.పవిత్ర వాణి కర్ల గారు ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో బి.ఎ (హెచ్.ఈ.పి) బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్ , బిజినెస్ అనలిటిక్స్ , బీఎస్సీలో ఎం.పి.సి, ఎం.పి.సి.ఎస్, ఎంఎస్సిఎస్ ,ఎం.ఎస్.డి.ఎస్, బి.జెడ్.సి, ఎం.జెడ్.సి గ్రూపులో అడ్మిషన్స్ కొరకు, ఆసక్తి గలవారు తమ టెన్త్, ఇంటర్ మార్క్స్ మెమోలు, ఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రాలు, ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తో కళాశాలలో సంప్రదించ వలసిందిగా తెలిపారు. వివరాల కోసం 9000229058 / 8099524949 నెంబర్లను సంప్రదించగలరు.